


శతకాలు

భక్తి,జ్ఞాన,నీతి

సుబుద్ధి శతకము





సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

నన్ను "నేను" తెలుసుకోవటానికి

నన్ను "నేను" మార్చుకోవటానికి

"నేను" గా ఉండటానికి

మరియు అత్యుత్తమ జీవన విధానానికి

కావలసిన భక్తి,జ్ఞాన,కర్మ,ధర్మ సమాచారం ఒకేచోట తెలుగులో ఉచితంగా!

సాధారణంగా వేదాంతం తెలుసుకోవాలనే కోరిక వుంటుంది, కాని గ్రంధాలు అందుబాటులో లేవు. ఇంకొకరి దగ్గర గ్రంధాలు వుంటాయి, కాని జిజ్ఞాసువులకి ఎక్కడ ఉన్నవో తెలియదు. అలాగే కొన్ని లైబ్రరీ లో కొన్ని రకాల పుస్తకాలు మాత్రమే లభ్యం అవుతున్నాయి, అంతేగాక విలువైన గ్రంధాలు సరైన సంరక్షణ లేక కనుమరుగైపోతున్నాయి, కనుక మన అందరి కోసం భారత ప్రభుత్వం పురాతన ఆధ్యాత్మిక గ్రంధాలను సంరక్షించే నిమిత్తం ఎంతో శ్రమతో కంప్యూటరీకరణ ద్వారా ఒక చోట చేర్చుతూ ఆన్ లైన్ చేయటం జరిగింది. ఇటువంటి విలువైన జ్ఞాన సంపదను మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావటానికి సాయి రామ్ సేవక బృందం ఉడతా భక్తి గా ఇప్పటివరకి దాదాపు **5000** పుస్తకాలను వివిధ వర్గాలుగా విభజించి PDF(eBOOK) రూపంలో ఆన్ లైన్ లో ఉచితంగా అందించటం జరిగింది. కనుక ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఇందుకు సహాయం అందించిన భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా http://www.new.dli.ernet.in), ఆర్కైవ్ వెబ్ సైట్(https://archive.org), గూగుల్ వెబ్ సైట్(https://www.google.co.in), మైక్రోసాఫ్ట్ వెబ్ సైట్(http://www.microsoft.com) కు మేము ఋణపడివున్నాము.అలాగే ఇటువంటి బృహత్తర కార్యక్రమానికి పెద్ద మొత్తం లో గ్రంధాలను అందించిన తిరుమల తిరుపతి దేవస్థానమునకు కూడా మనం ఋణపడివున్నాము. సాయి రామ్ సేవక బృందం కోరుకొనేది ఒక్కటే, ప్రతి ఇల్లు ఆధ్యాత్మిక జ్ఞాన గ్రంధాలతో నిండిపోవాలన్నదే మా కోరిక.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in లేక http://www.dli.ernet.in
2) సాయి రామ్ వెబ్ సైట్: http://www.sairealattitudemanagement.org
3) సాయి రామ్ గూగుల్ సైట్: https://sites.google.com/site/sairealattitudemanagement
4) ఆర్కైవ్ వెబ్ సైట్: https://archive.org/details/SaiRealAttitudeManagement

ఈ జ్ఞాన యజ్ఞం పై గల సలహాలు,సూచనలకు సేవక బృందాన్ని సంప్రదించుటకు: sairealattitudemgt@gmail.com

సాయి రామ్ భక్తి,జ్ఞాన సమాచారం: https://www.facebook.com/SaiRealAttitudeManagement

సాయి రామ్ భక్తి,జ్ఞాన సంబంద వీడియోలు: https://www.youtube.com/user/sairealattitudemgt

ఈ జ్ఞాన యజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,మీరు సంతృప్తులైతే మరొక సాధకునికి, జిజ్ఞాసువులకు మార్గం చూపించగలరని ఆశిస్తున్నాము. మీరు చదువుకోవటంలో ఏమైనా ఇబ్బంది కలిగితే సేవక బృందంను సంప్రదించగలరు. ఒకవేళ మా సేవలో ఏమైన పొరపాటు వస్తే మన్నించగలరు.

ఈ గ్రంధపు భారత ప్రభుత్వ డిజిటల్ లైబ్రరీ గుర్తింపు సంఖ్య: 2020050014801

గమనిక: భక్తి,జ్ఞాన ప్రచారార్థం **ఉచితంగా eBook** రూపంలో భారత ప్రభుత్వపు సహాయంతో ఇవ్వడం జరిగింది. ఈ గ్రంధముపై వ్యాపార,ముద్రణ హక్కులు రచయిత,పబ్లిషర్స్ కి గలవు, కనుక వారిని సంప్రదించగలరని మనవి చేసుకొంటున్నాము.

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

శ్రీరస్తు.

సుబుద్ధిశతకము

ఖాసీం ఆలీషాచే

రచియింపఁబడి

గుంటూరు కన్యకా ముద్రాక్షరశాలయందు

ముద్రింపఁబడినది.

సుబుద్ధి శతకము.

క॥ శ్రీమహిళామణి త్రిజగ
ద్దామోదర ప్రశస్తమణియు దైవగణపురం
ధ్రీమణి దుర్గాబ్ధికుమా
రీమణి నను నిత్యముఁ గనికరించు సుబుద్ధీ! 1

క॥ భువి దివి సర్వగ్రహా ణాం
ర్ణవహంచలసూర్యమాంతరిశ్వాదుల నే
పరివరుఁడు సృజించె నాభూ
క్షపుని బరాత్పరుని బరుని దలఁతు సుబుద్ధీ!

క॥ ద్వ్యక్షరి, పంచాక్షరి, య
ష్టాక్షరిమంత్రముల కెవ్వఁడనుకూలుఁడో యా
యక్షరుని సర్వలోకా
ధ్యక్షుని దక్షుని నుతింపు మనసి సుబుద్ధీ! 3

క॥ సనకాదులైన భక్తిం
గని తొలి కార్యానుకూల్యఘటనార్థం బే
యనిమిషునిఁ గొల్తు రిల నా
గణనాథు నుతింపవలయుఁ గాదె సుబుద్ధీ! 4

క॥ రసవాగ్రచనలకై స
ద్రసపేశలమాధురీనిరంకుశభాషా
రసికత్వమందఁ గుశలత
నొసఁగఁగ భారతిని గొల్వు ముర్వి సుబుద్ధీ !

క॥ కందంబులు సుకవీశుల
కందంబు లమందసుందరాజ్ఞాస్యలకున్
గుందంబులు బుధకర్ణా
నందంబు లటంచు వ్రాసినాఁడ సుబుద్ధీ ! 6

క॥ జిలిబిలిముద్దులు గుల్కెడు
తెలుఁగుపదంబులవెలుంగు తియ్యనిపద్యం
బులు సులభశైలి నుండిన
గలుగునుగద తుష్టి బాలికలకు సుబుద్ధీ ! 7

క॥ వ్రాసితి నీపద్యంబుల
నీసువహింపంగఁ బోకుఁడీ తప్పిద మెం
తేసికవీంద్రునికే కా
నీ సహజము వేఱఁ జెప్పనేల సుబుద్ధీ ! 8

క॥ అల్లనఁ దెలుఁగుకవిత్వం
బల్లియుఁ గవయిత్రి యనఁ మహాగౌరవముం
బెల్లుగఁ గాంచినకుమ్మరి
మొల్లకు జోహారు లిడుదు మొదట సుబుద్ధీ !

క॥ తదుపరి, పూర్వకవీంద్రుల
పదశతపత్రముల కేను బ్రణుతు లొనర్తున్
మది నెంతు నేఁటికవులను
సది కవి కాచారమగు నటంచు సుబుద్ధీ ! 10

క॥ అత్తను గులదేవతగా
నుత్తముఁడగు మామ నెప్పు డుర్వీంద్రునిగా
బత్తిని సేవించెడిసతి
సత్తమురాలి యటండ్రు సకలజనులు సుబుద్ధీ !

క॥ ఉదయమున లేచి నాథుని
వదనాబ్జముఁ గాంచి పిదప పరభక్తిని ద
త్పదములు విడువక కొల్చిన
నదిరా సౌభాగ్యవతి యటండ్రు సుబుద్ధీ !

క॥ జనకజ యల్లకుముద్వతి
యనసూయ యరుంధతీముఖాబ్జేక్షణ లే
పను లాచరించి సద్గతిఁ
గనిరో తత్క్రమ మెఱుంగ ఘనము సుబుద్ధీ !

క॥ ధీరుల సేవించుటయున్
నేరుపుతో వరుసియాజ్ఞ నెరవేర్చుటయున్
సారెకు హరిఁ గొలుచుటయున్
నారీమణి కిది సులక్షణంబు సుబుద్ధీ ! 14

క॥ పతిఁ బరమాత్మునిగా మది
సతతము పూజించునట్టి సద్గుణవతి నే
సతియనియుఁ బరసుపతి
ప్రతియనియుం గొల్చువారు పరులు సుబుద్ధీ!

క॥ మగఁడెంతచుల్కనైనను
మగనిం గినుకయ్యు నవమానింపకయేఁ
దగ నతని సేవసేయునఁ
దెగఁబడి తెగనాడరాదు తెలియు సుబుద్ధీ!

క॥ కష్టములను సౌఖ్యములను
నిష్ఠంబున నోర్చి పతిహృదయం బెఱుఁగన్
గష్టాకష్టంబులలో
స్పష్టంబుగఁ బలికి విడువవలదు సుబుద్ధీ! 17

క॥ వండక పెట్టక పైఁ గాఁ
దిండికి రమ్మన్నఁ గూడఁ దెగసిగ్గుసతిన్
గండాలు కండెలుగాఁ దెగ
ఖండించినఁ బాపమేమి గలదు సుబుద్ధీ! 18

క॥ తగువాఁడగు మగఁడుండఁగ
నిగఁద్రొక్కి పెటాళికోపముఁ దెగదీరగనా
వగలాడిని జెడుబోటిని
దెగనరికిన లోటులేదు తెలియ సుబుద్ధీ! 19

క॥ ఆడిన నెపమాడుచుఁ గో
ట్లాడినఁ బతితోఁ ప్రగల్భలాడి మనెడునా
యాఁడుది యాఁడుది గాదర
గాడిదరా యందు రెల్ల ఘనులు సుబుద్ధీ! 20

క॥ ఇమ్ముగ పరువమ్మందునఁ
గ్రొమ్మించులవలెఁ జరించుగుడుచేటుల కా
యిమ్ముల వినాశమైనను
దమ్మిడిసేయంగనైనఁ దగునె సుబుద్ధీ! 21

క॥ పతికిన్ సుతులకు నిడి తా
గతికిన సంగతుకకున్న నన ననుకొను నా
సతికిఁ స్వర్గము మోక్షము
సతులిలసౌభాగ్యమొప్పు టనఁడ సుబుద్ధీ!

క॥ పలుదోమ కొండలుదోమక
వలువలుదోమకయె యెడ్డెవర్తన మొనరన్
గడుపే కైలాసముగా
నిల బ్రతుకుటకంటె నీచమేమి సుబుద్ధీ! 23

క॥ చీఁకటిఁ బాపఁగ దివ్వెయు
నాఁకలి విపదంబుఁ బాప నన్నము లేమిన్
శోకాపహఁ గృహిణియు నాథుని
వ్యాకులత నడంప సతియు నగును సుబుద్ధీ!

క॥ రచ్చల కెక్కకు మెప్పుడుఁ
గచ్చకుఁ గాల్ దువ్వి తోడికాంతాతతితో
మచ్చరివై మెలఁగకుమీ
మెచ్చులకై యదరకుంట మేలు సుబుద్ధీ !

క॥ దారిద్ర్యంబున బంధులఁ
జేరకు తద్బంధువులను జేరుటకన్నన్
ఊరూరఁ గొంపకొంపల
వారక బిచ్చంబు లెత్తవచ్చు సుబుద్ధీ ! 26

క॥ యాత్రల సేవల కేగుచు
గాత్రముఁ జెడఁగొట్టికొనుట ఘనమా కించి
న్మాత్రము పరమాత్మ నెదన్
స్తోత్రం బొనరింప ముక్తిదొరకు సుబుద్ధీ !

క॥ ఒడెమున్నను మిక్కిలివం
గడమున్నఁ గరంబు పోయగంబడియున్నన్
నడవడిఁ జెడుగై మనుచో
గడఁ జూతురు నీచజాతికరణి సుబుద్ధీ ! 28

క॥ బికిరం బెత్తెడివారల
వికలాంగుల హీనజనుల వెడఁగులఁగని నీ
వకటా పరిహాసము చే
యకుమా ! భగవత్ప్రయత్న మగ్గి సుబుద్ధీ !

క॥ మంచియుఁ జెట్ట యెఱుంగని
కొంచెపుతుంటరులతోడ గుణహీనులతో
వంచితబుద్ధులతో నెపు
డించుక స్నేహంబు సలుప కీవు సుబుద్ధీ! 30

క॥ వినవలెఁ బెద్దలనీతులఁ
గనవలె నిర్భాగ్యజనులఁ గనికర మలరన్
మనవలె సమయోచితముగఁ
గొనవలె సద్యశము పతినిగొల్చి సుబుద్ధీ!

క॥ ఉండియు లేమిడి కావడి
కుండ లటంచును వచింత్రు గుణశేఖ లక్షం
బుండిన నలరకుమా లే
కుండినఁ జింతిల్లఁబోకు ముర్వి సుబుద్ధీ! 32

క॥ వెన్నెల కొన్నాళ్ళటుపైఁ
గ్రన్ననఁ జీకటి యొసంగుకరణి నెలంతల్
కొన్నాళ్ళు కష్టమొందినఁ
గొన్నాళ్ళైనను సుఖంబుగొందురు సుబుద్ధీ!

క॥ తనయూరివారితోడను
దనపరిచారికలతోడఁ దనబాంధవులతో
ననయము పగఁగొనియుండిన
ధనపతిసతికైన యశము దఱుగు సుబుద్ధీ!

క॥ లక్షణ మెఱుఁగని కవితము
శిక్షలఁ బెఱుఁగనిపడంతిశీలం బిలలో
భిక్షాటనంపుజీవన
ముక్షయమగునింద కిరవు లగును సుబుద్ధీ!

క॥ లయ యెఱుఁగని సంగీతము
ప్రియమెఱుఁగనితిండి తండ్రిపెట్టినయమ్మున్
వ్యయ మెఱుఁగనిడంబంబును
నియమం బెఱుఁగని నెలంత నెఱియు సుబుద్ధీ!

క॥ కవి కీనివాని త్యాగముఁ
బవరమునం బాఱిపోవుబంటుతనంబున్
ధవుఁ డొల్లనిసతిజన్మము
భువిని నిరర్థకతఁ గాంచుఁబొమ్ము సుబుద్ధీ! 37

క॥ విడువకు సద్గుణపుంజము
లడుగకు మంతనము లెవరికైన
నుడువకు మేకాంతంబుల
నుడు లెవ్వరికైన; దాన నొగులు సుబుద్ధీ!

క॥ నీతిస్థిరులగు పెద్దల
వ్రాఁతలు వేదములుగాఁగ వంచకకృతులౌ
వ్రాఁతలు బూతులుగా మది
నాత్మలు దలపోయుటే ఘనంబు సుబుద్ధీ!

క॥ లాతులు భ్రాతలుగా స్వ
జ్ఞాతులధనధాన్యముల్ విషప్రాయముగా
నేతరి సన్యార్థంబులు
రోతలుగా నెంచుమత వెఱుంగు సుబుద్ధీ !

క॥ రమ్మని పిల్వనిపేరం
టమ్మునకున్ శాత్రివసికటమ్మునకున్ స
ఖ్యమ్మొనఁగనట్టిబంధు
త్వమ్మున కేఁగఁజనఁగవలదు సుబుద్ధీ !

క॥ తనయందముఁ దనచందముఁ
దనదాతృతఁ దనయశంబుఁ దనగౌరవముల్
జనులకుఁ దగుఁ దగఁ బొగడఁగఁ
దనుదానే పొగడుకొంట తగదు సుబుద్ధీ !

క॥ పడుచుందనమునఁ దొడఁబడి
మిడిసిపడిచరించి క్రిందుమీఁ దెఱుఁగనిచోఁ
గడ కాయమపురిలో నా
చెడుగుమదండమునయముఁడు చెండు సుబుద్ధీ!

క॥ గడననిమిత్తము తెగఁబడి
చెడిపెంధనమునఁ గొలంబుఁ జెఱచుటకన్నన్
మెడబండతోడ బావిని
బడిచచ్చుట మేలుగాదె పరగ సుబుద్ధీ ! 44

క॥ కడదేశ మరుగవచ్చును
సిరులుం గొంగత్తి బిచ్చమెత్తఁగవచ్చుఁ
బడి వినవచ్చు నసురులఁ
జెడి బ్రతుకుటకంటె లేదు చెఱుపు సుబుద్ధీ!

క॥ వెలి వెలుఁగక, చెలి వెలుఁగక,
పరమాఱుఁగక, బ్రతుకఁజూచు బ్రతుకొక బ్రతుకా?
చిరకాల ముండదే యిలఁ
గరటంబది యేమి సార్థకంబు సుబుద్ధీ! 46

క॥ విటుఁ డెంతరసికుఁడైనను
విటకత్తియ యెంత నేర్పు వెలఁదుకయే, న
న్నటికేసి దర్దురాకృతి
తటుకునఁ జెడఁగాని నిల్వఁదరమె సుబుద్ధీ!

క॥ శిలకును శైలంబున కీ
యిల దోమకు నేనుఁగునకు నెంత యెడంబో
కులకాంతకు వెలకాంతకుఁ
గలయంతర మంతకన్న గనుసు సుబుద్ధీ! 48

క॥ కూలికి నాలికిఁ జనుగ
య్యాళికి షడ్గుణగణంబు లలవడఁగలవా?
గాలికి విడిచినపట మది
49 యేలోకముఁ జనునో! యెవ్వఁ డెఱుఁగు సుబుద్ధీ!

క॥ మెతుకిడు నెడఁ దల్లివలెన్
రతి రతిబలెఁ, బనుల దాసిక్రమమున, గృహసం
గతులందు మంత్రివలెనే
పతియెడ సతి మెలఁగవలయుఁ బరగ సుబుద్ధీ!

క॥ చెంగులు చీరాడఁగ బల్
ఖంగునఁ గాల్ఱెట్లెల్ల ఘులుఘల్లురనన్
బొంగుచు భోగాంగనవలెఁ
జెంగునఁ జెంగునను నడువఁ జేటు సుబుద్ధీ!

క॥ తనవారికంటె ముందుగఁ
దినరా దేవస్సువైనఁ దిననేర్చినచో
నెనుబోతని మనుబోతని
తినుబోతని లోకమెల్లఁ దెగడు సుబుద్ధీ! 52

క॥ తనవలెఁ గనవలెఁ బ్రాణుల
నెనయక కాఠిన్య, మది యహింసాధర్మం
బనవలె నదియే స్వర్గం
బనవలె వినుమీ సునీతి నవని సుబుద్ధీ! 53

క॥ ఘటమువలెన్ జటుపోటిఁ జను
ఘట మిది శాశ్వతముగాదు గావున నత్యు
త్కటమగు భవవనధిని సం
కటములఁ బడనేల ముక్తిఁ గనుము సుబుద్ధీ!

క॥ పరువమున బుద్ధి తొరతొరఁ
బరుగిడిపోవు దానితోడఁ బరుగిడఁదరమా?
కరువలికైనను మురహరు
గరుడునికైనను బరంబుఁగనుము సుబుద్ధీ!

క॥ మదనుం డదయుం డంచని
వదరిరి కవివరులు చపలభావోన్మదులై
యది తథ్య మంచు నెంచకు
మతియే మన్మథుఁడు దీర్ఘమతికి సుబుద్ధీ!

క॥ తనబుద్ధి తనకువశమై
చన ముల్లోకములఁ గెల్వఁజను నెవ్వాఁడున్
దనయింట గెల్చుగద ర
చ్చను గెల్వఁగఁ గడగిపోవఁజాలు సుబుద్ధీ! 57

క॥ కామాదు లనెడు శత్రులు
లోఁబరిగినవారు సుమ్మీ లోఁగనుగొనుమీ
కామాదుల నిర్జించిన
రాముఁడుఁ జేరవచ్చు రమణ సుబుద్ధీ! 58

క॥ మాయను సృష్టింపంబడి
మాయను బెనుపొంది కడకు మాయాజగతిన్
మాయావర్తభ్రమఁబడి
మాయంబైపోవు ఘటము మఱిగాని సుబుద్ధీ!

క॥ మరియాద లేనికుజనుల
దరిఁజేరకు భృత్యజనుల దయఁగను గొనుమీ
గురిలేనివారిఁ గూడకు
సిరిచెడి చుట్టములఁజేరఁ జేటు సుబుద్ధీ! 60

క॥ ధరణీసురులకుఁ దాపస
వరులకు హరిభక్తులకు నవంచితవిద్యా
ధరులకు గురులకును భిష
గ్వరులకు నెదు రెందు వాడవలదు సుబుద్ధీ!

క॥ కడు లేమిడియుం డున్నను
జెడుకాలము చేత నొరుల సేవల నున్నన్
నడుకానలందు నున్నను
విడఁగూడదు కన్నవారి వినవె సుబుద్ధీ! 62

క॥ మఱఁదుల బావల యెదుటను
బిరబిర వెసఁదిరుగరాదు బిడియ మడంగన్
బొరిఁ బోరుగువారికొంపల
కరుగకు పనిపాటలేక యరసి సుబుద్ధీ! 64

క॥ మతినిల్పి నిముసమైనను
పతిభక్తిని దాసితోడ భగవద్భక్తిన్
సతతం బొనరింపఁగ నా
కతమునఁ గైవల్యమబ్బఁగలదు సుబుద్ధీ! 64

క॥ మగఁ డొకవిటరాలి నిలన్
దగిలియుఁ దావకసుఖంబుఁ దలఁపకయున్నన్
దగవా మీకిదియని పెను
వగఁగొని పగఁ దగవహింపవలదు సుబుద్ధీ!

క॥ కొట్టినఁ దిట్టిన మగఁ డీఁక
గట్టిగ మెడఁబట్టి గెంటి కాదనినను దాఁ
బుట్టింటి కేగ కెప్పుడు
మెట్టిన నట్టింట నుంట మేలు సుబుద్ధీ! 66

క॥ మగఁ డింటలేనియప్పుడు
ఖగవాహనుఁడైన భువనకరుఁడగు సాక్షా
ద్భగవంతుఁడైన వచ్చిన
తెగఁబడి మాటాడరాదు తెలివ సుబుద్ధీ!

క॥ పరపురుషులతోఁ జుట్టపు
వరుసఁగలిగినట్టి యెట్టివారలతోడన్
మఱఁదులతో బావలతో
సరసము లాడంగ సతికిఁ జనదు సుబుద్ధీ! 68

క॥ నిప్పచ్చరమున భర్తను
దెప్పకు నీయింటిగుట్టు తెర వెవ్వరికిన్
జెప్పకు పలువురు వలదను
నెప్పని నేసయును జేయ కెపుడు సుబుద్ధీ! 69

క॥ బ్రతుకుదినంబుల మోక్షపు
గతులన్ వెదుకంగవలయుఁగానీ పటుజీ
వితమును వితఁజేయ నధో
గతిపాలగునమ్మ కాంత కడకు సుబుద్ధీ! 70

క॥ తిట్టినఁ దిట్టక, కొట్టినఁ
గొట్టక కోపంబుఁగొనినఁ గోపముఁగొనఁబో,
కెట్టి కలంతలనైనను
నొట్టిడుకొని యోర్చియుండుటొప్పు సుబుద్ధీ!

క॥ కాసుల కూసరమైనను
గ్రాసంబున కింతగంజి కలుగకయున్నన్
వేసరమైనను బరులకు
దాసీతనమొప్పుకొనుట తప్పు సుబుద్ధీ! 72

క॥ దొరసానివైనఁ గానీ
నరపతితలఁదాల్చు వలపువారివె కానీ
మరుతరుణివె కానీ మఱి
పరులన్ బరుసంబు లాడవలదు సుబుద్ధీ! 73

క॥ బ్రతికిననాల్గుదినంబులు
పతిభక్తియు సంతతంబు పరమేశుపదా
హితభక్తియుఁగొని యిల స
ద్గతి వెదుకన్ వలయు మమతగలిగి సుబుద్ధీ!

క॥ చచ్చినమీఁదటఁ దనతోఁ
బుచ్చినవస్త్వైక్యనఁ దరలఁబోవదు జీవం
బిచ్చో నున్నపుడే కడు
నచ్చుపుధర్మములఁ జేయనగును సుబుద్ధీ! 75

క॥ తలఁపులలో వలపులలోఁ
గలలోపలనైన నొరునిఁ గననేరనియా
కలికిని జిలుకలకొలికిని
బలుకులజవరా లనంగఁ బరగు సుబుద్ధీ! 76

క॥ గురువరుల సర్వవిద్వ
ద్వరుల ధరామరుల దైవతస్తుతినిష్ఠా
పరుల సుహృద్వరుల నిలన్
బరమాదరమునను గాంచఁబాడి సుబుద్ధీ! 77

క॥ గరువమున సకలకీర్తులు
దరుగును బంధువులు హితులు దారెల్లరు నొ
ల్లరు విభవ మంతయుం జెడు
సిరిచెడు మదిచెడుఁ గొలంబుచెడును సుబుద్ధీ!

క॥ వినయమున నెల్లవారికి
ఘనతయు నిఖిలప్రజాభిగౌరవ మబ్బున్
ధనకనకైశ్వర్యోన్నతు
లనయము వర్ధిల్లు శుభము లలరు సుబుద్ధీ!

క॥ పరగృహములందుఁ బండుట
పరజనతతితోడ మిగుల భాషించుటయున్
బరసతులతప్పు లెన్నుట
తెలివకుఁదగనట్టి తెలివు తెలియు సుబుద్ధీ!

క॥ పడిపడి రాళ్ళకు మ్రొక్కిన
వడివడిఁ దీర్థాటనంబు వదలక గొనినన్
గడియించినట్టిపాతక
ముడుగునె హరిభజన లేకయున్న సుబుద్ధీ!

క॥ చక్కదనం బున్నదియని
క్రొక్కారపను లాచరించి కులమంతటి క
మ్మక్కా దుశ్శాసనముం
జెక్కించుటకన్న లేను చెడుగు సుబుద్ధీ! 82

క॥ పిల్లల గుణాగుణంబులు
తల్లులవలన న్వెలుంగఁదగుఁ గాన నిలన్
బిల్లతనంబుననుండియు
సల్లాపములే వచింపఁజనును సుబుద్ధీ! 83

క॥ గారాబంబున బిడ్డల
నూరూరికిఁ గొంపకొంప కూరక యెప్పుడున్
జేరఁగనీయకు మావిధి
వారికి దుర్గుణము పట్టువడును సుబుద్ధీ! 84

క॥ పెద్దలఁ గనికరమునఁ గని
యొద్దిక బుద్ధులనుగఱపు నొజ్జల నెల్లన్
దద్దయు సేవించినచో
నద్దిర పరలక్ష్మి యది యటంద్రు సుబుద్ధీ!

క॥ చదువుము సద్గతులిచ్చెడి
చదువుల నీసుతుల సుతల సద్విహితతతిన్
జదివించుము మది నెంచిన
చదువే సద్గతికి నావసథము సుబుద్ధీ! 86

క॥ ఇమ్మగు సొమ్ములతో ఘుం
ఘుమ్మన దంధణమనన్ బజారుల వెంటన్
గ్రుమ్మరెడు నాఁడుదానిన్
ద్రిమ్మరిలో త్తనుచు జనము దెగడు సుబుద్ధీ!

క॥ కోపము ఘోరంపువిప
ద్ధూపము దుర్భరదురంత దుష్కృతయుతమా
కూపము గావున సుజనుఁడు
కోపము విడవలయు ముక్తికొఱకు సుబుద్ధీ!

క॥ శాంతము విలసత్కార్యా
శాంతము చిరసౌఖ్యసద్యశఃప్రాంతము వే
దాంతోదంతము శాంతము
శాంతంబే యుండవలయు సతికి సుబుద్ధీ! 89

క॥ చిన్నలలోఁ బెద్దలలోఁ
దన్ను దయంబెనుచునట్టి తలిదండ్రులలో
నన్నలలోఁ దమ్ములలో
మన్నడిగాఁ దిరుగుచున్కి మతము సుబుద్ధీ !

క॥ అందఱు బందుగు లగుదురె?
క్రందున సుఖమందు నష్టకష్టములందుఁ
బొందుగ విడువక ప్రోచెడి
బందుగుఁడే బందుగుండు వరగ సుబుద్ధీ! 91

క॥ ఎంచకు మితరుల మది మ
న్నించకు మెదురాడ సుతులనేని; ధర యా
చించకు నీచాత్ముల సా
ధించకు పగఁగాని విరోధినేని సుబుద్ధీ! 92

క॥ తలిదండ్రు లర్థకాంక్షను
ఖలునకో జారునకో జీర్ణకాయునకో ని
న్నలవడ నీఁబూనినచో
వలదని కడఁద్రోయు వెఱువవలదు సుబుద్ధీ !

క॥ వంతయొ సంతసమో తన
కాంతునితోఁబాటు భావికముఁగాని మనునా
కాంతామణిచూడామణి
నింతులమేల్బంతిఁగాఁగ నెంత్రు సుబుద్ధీ! 94

క॥ కళలే తొడవులు కవులకుఁ
గళలే తొడవులు సుగాయకప్రవరులకున్
గళలే తొడవులు సతికిన్
గళలే భోగినికిఁ దొడవుగాదె సుబుద్ధీ! 95

క॥ ధనమున్నయప్పు డెల్లరుఁ
దనవారలె రాజుగూడఁ దనసేవకుఁడే
మునులైనఁ దనకు హితులే
ధనమాహాత్మ్యంబుఁ జెప్పఁదరమె సుబుద్ధీ!

క॥ కాన ధనార్జన మెల్లరుఁ
బూనవలెన్ బూనిఫలముఁ బొందినమీఁదన్
లేనిత్తుధార్తుల యార్తిని
మానుపవలె నదియె పుణ్యమతము సుబుద్ధీ!

క॥ అంతఃపురంబునం గల
మంతన మేలాటిమాన్యమానినికైనన్
జింతాకంత వచించినఁ
గాంతకుఁ బ్రాణాంతకంబుగాదె సుబుద్ధీ! 98

క॥ వెఱువవలెన్ దనమగనికి
మఱఁదులకును బావలకును మామలకెపుడున్
వెఱువవలెఁ గన్నవారికి
వెఱువవలెన్ గర్వపడక వెలఁది సుబుద్ధీ! 99

క॥ తనదేహముఁ దనగేహము
ననయముఁ బరిశుభ్రపఱుపనగు నెల్లరకున్
దనుశుభ్రత గృహశుభ్రత
ఘనమే ఘనమనెద రెల్లఘనులు సుబుద్ధీ!

క॥ పతిభక్తి దైవభక్తియు
నతిథులయెడభక్తి సూనృతాసక్తి లస
త్కృతిగల్గుసతికి వేరగు
వ్రతజపతపములు మరేలవలయు సుబుద్ధీ!

క॥ బాలికలకు బాలురకును
దేలికగాఁ దెలియఁ దేటతెలుఁగుపదంబుల్
గ్రాలెడుపద్యంబుల నే
చాలగ వ్రాసితిని దీనిఁజదువు సుబుద్ధీ! 102

క॥ మతిమంతుల హృద్గతమై
క్షితి సాధ్వీతిలకములకు శ్రీకరమై శా
శ్వతమై మత్కృతమగునీ
శతకము వర్ధిలునుగాత సతము సుబుద్ధీ! 103

సుబుద్ధిశతకము
సంపూర్ణము.